వల్లికి వొళ్ళు మండింది. ఏమిటి అదా: టీ! ఇదేం ఆఫీసా! అతని గొంతులో ఎప్పుడూ అధికారమూ, గర్వమూ యేనాసీ యింకో ధ్వని వుండదా! అతను పొడ్డున్నాడు కాబట్టి తను తప్పకుండా వెళ్ళి తీరుతుంది.'' వల్లి విసురుగా వచ్చేసింది.

బాగా చీకటి పడింది.

కార్పొరేషన్ దీపాలు వెలుగుతున్నాయి, గుమాస్తా పేలవమయిన నవ్వుల్లా: ఏం సందడి! అంతా నవ్వుతూ గడపాలని ప్రయత్నించేవాళ్ళే!

ఉనేగా సెంట్ వాక్కా అబ్బాయి వల్లిని రాసుకుంటూ వెళ్ళాడు

వల్లి భుజంమీది ప్లాస్కు అటూ యిటూ వూగింది.

''పీడమొహం తగలెయ్య! కళ్ళు కనిపించట్లా: డాష్ కొట్టడానికి అంతులేని ధైర్యం. మళ్ళీ పెళ్ళంటే అంతులేని భయం!....'' నవ్వుకుంది వల్లి తన ఆలోచనలకు.

''పెళ్ళి: ఎందుకు! పెళ్ళి చేసుకుంటే అందం ఏముందీ: లేనిపోని బెడద నెత్తికి తెచ్చుకుంటమే: పిల్లలు - సంసారం అదో తప్పుకోలేని గొయ్యి. విలువనా ఒగబడాల్సిందే: ప్రియుడు రాళ్లగా వుండే వేరు. భార్యగా చేసుకుంటే వప్పనయి పోదూ!''

చీకటియిల్లు ఆహ్వానించింది వల్లిని.

శాంతిపి నిస్పృహగా వావమీద కూలబడింది కళ్ళుమూసుకుని వ్యర్థమయిన జీవితం! మార్పులేని నిరాశ!

కన్నతల్లి పట్ల బాధ్యతకూడా సరిగ్గా నిర్వర్తించలేక పోతోంది.

* *

మధ్యాన్నం! కాగితాలు ప్లైప్ చేస్తోంది అర్జెంటని. రామువచ్చి పిలిచాడు ఫోను వచ్చిందని,

తనకు ఫోను ఎక్కడ్నుంచి!?

వల్లి రుమాలుతో మొహం తుడుచుకుంటూ చక్రవర్తి గదిలోకి వెళ్ళింది రిసీవర్ బల్లమీద వుంది.

''హలో'' అంది వల్లి. చెయ్యి కంపించింది

* *

వల్లి మొహం పాలిపోయింది. గట్టిగా బల్లని పట్టుకుని

''ఎప్పుడూ?'' అంది వొణుకుతున్న గొంతుతో.

* *

వల్లి గొంతులో మార్పుకి చక్రవర్తి తలెత్తి చూశాడు.

రిసీవర్ పట్టుకున్న చెయ్యి వొణికిపోతోంది. మొహం పాలిపోయి పెదిమలు నల్లబడ్డాయి. కళ్ళనుంచి నీళ్ళు జారుతున్నాయి,

చక్రవర్తి జాగ్రత్తగా విన్నాడు అటునుంచి వినపడుతున్నదాన్ని. వాళ్ళ అమ్మగారిక్కడబోలు కండిషన్ ఏం బాగా లేదట. మాటకూడా పోయిందట.

